హైదరాబాద్ వార్త

నగరంలో "గంజాయి పొగలు"

-నిత్యం మత్తులో చిత్తవుతున్న యువత న-పార్కులు,నిర్మానుష్యప్రాంతాలే అడ్డా

-పీల్చేవారిలో స్కూల్,కాలేజీ విద్యార్థులే అధికం -వ్యసనంగా మారుతుంటంతో జీవితాలు నాశనం

హైదరాబాద్, ఏప్రిల్ 3,ప్రభాతవార్త: సిగరేట్..మద్యపానం విద్యార్థులకు ఫ్యాషన్‌గా మారింది. ఇది చాలదన్నట్లుగా ప్రస్తుతం వారు గంజాయి స్థాయికి చేరుకుంటున్నారు. ఇప్పటికే సిగరేట్ అలవాటు ఉన్నవారు ఆమత్తు చాలదన్నట్లు సిగరేట్‌లోని పొగాకు పదార్థాన్ని తీసేసి దాంట్లో గంజాయి నింపుకుని పీల్చుతున్నారు. పుస్తకాలు పట్టాల్సిన చేతులతో గంజాయి పీలుస్తూ ఆమత్తులో జోగుతున్నారు. అసమయంలో ఎవరైనా ప్రశ్నిస్తే వారికి కొట్టడానికి సైతం వెనకాడటం లేదు. ఎక్కడంటే అక్కడ...ఎప్పుడు కావాలంటే అప్పుడు అందుబాటులో ఉండటంతో గంజాయి వినియోగం రోజురోజుకూ అధికమౌతోంది. యువకులే కాదు..విద్యార్థులు,అమ్మాయిలు సైతం గంజాయి మత్తులో తూగుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఇటీవల నగరంలోని పలుప్రాంతాల్లో దాడులు నిర్వహించిన పోలీసులకు ఒకే రోజు కోటికి పైగా విలువైన గంజాయి దొరికింది. దీన్ని బట్టి నగరంలో గంజాయి వినియోగం ఎంత ఉందో ఇట్టే అర్థమౌతుంది. విద్యార్థులే లక్ష్యంగా కొన్ని ముఠాలు గంజాయిని సరఫరా చేస్తున్నట్లు తెలుస్తుంది. వైజాగ్ తదితర ప్రాంతాల నుండి గంజాయిని తీసుకువచ్చి శివారు ప్రాంతాలను అడ్డాలుగా చేసుకుని విద్యార్థులకు, యువకులకు సరఫరా చేస్తున్నారు. దీంతో ఈ మత్తుకు బానిసవుతున్న విద్యార్థులు డబ్బుల కోసం నేరాల బాట పడుతున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడౌతుంది. ఇటీవల ఎల్బీనగర్‌లోని వనస్తలిపురంలో గస్తీలో ఉన్నపో లీసుల గంజాయి పీలుస్తున్న ఓయువకుడిని పట్టు కోగా ఇంటర్మీడియట్ చదువుతున్న అతడు గంజా యికి మత్తుకు బానిసై నేరాల బాట పట్టాడని తేలింది. ముఖ్యంగా బస్తీలు,కాలనీల్లోని యువత నగరంలో గంజాయి బాటపట్టి తమ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని పోలీసుల దర్యాప్తులో తేలింది. ఇందులో ఇంజనీరింగ్ విద్యార్థులు మొద టిస్థానంలో ఉండగా..ఇంటర్మీడియట్,డిగ్రీ విద్యార్థులు రెండో స్థానంలో ఉన్నారు.

నైట్‌ఔట్ పేరు చెప్పి బయటికి..

మత్తుకు అలవాటు పడిన యువత చాలా మంది తమ ఇండ్లలో నైట్‌ఔట్ పేరు చెప్పి బయటికి వస్తున్నారు. సాధారణంగా తల్లిదం డ్రులు నైట్‌ఔట్ అనగానే సే న్నిమితులతో చదువుకునేందుకు వెళ్తున్నట్లు భావిస్తున్నారు. కానీ..నైట్‌ఔట్ అంటే గంజాయి తాగిన తర్వాత రోడ్లపై షికారు చేయడం, నిర్మానుష్య ప్రాంతాల్లో రాత్రిపూట ఎవరైనా ఒంటరిగా కనపడితే వారిని దోచుకోవడం చేస్తున్నారు. ఇలా చాలా మంది యువకులు రాత్రి 10గంటల తర్వాత నిర్మానుష్యంగా ఉండే ప్రాంతాల్లో సంచరిస్తుననట్లు తెలుస్తుంది.

పార్కులు,నిరా న్మనుష్య ప్రాంతాలే అడ్డాలు..

శివారు ప్రాంతాల్లోని పార్కులు,చెరువులు, గుట్టలను యువత అడ్డాలుగా చేసుకుని అక్కడ గంజాయిని సేవిస్తున్నారు. గంజాయిని సిగరేట్లలో నింపుకుని వాటిద్వారా మత్తును ఆస్వాధిస్తున్నారు. ఆసమయంలో స్థానికులు ఎవరైన వెళ్ళి మీరు ఏం చేస్తున్నారు..అని ప్రశ్నించినా వారిపై ఎదురుదాడికి దిగుతున్నారు. చాలా మంది చదువుకోవడం కోసం నగరానికి వచ్చి..శివారు కాలేజీల్లో చేరి ఆతర్వాత చదువును పక్కన పడేసి గంజాయి దమ్ములను పీలుస్తూ విద్యాభ్యాసాన్ని నాశనం చేసుకుంటున్నారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు కళాశాల విద్యార్థులపై నిరంతరం నిఘా పెడుతూ వారుదారి మళ్లకుండా చూసుకోవాల్సిన అవసరం ఉంది.

ఒక్కసారి పీల్చారంటే...

గంజాయి ఆకును ఒక్కసారి పీల్చామంటే దానికి దూరం కావడం కష్టం. ప్రతి వ్యక్తి శరీరంలో ఆల్కహాల్ ఎంతఅవసరమో అంతే ఉండాలి. అవసరమైన దానికంటే ఎక్కువ డ్రగ్స్ తీసుకునే వారి ఆయుష్షు రోజురోజుకూ తగ్గిపోతుంది. అంతేకాకుండా సమయానుకూలంగా మత్తుకావాలనే కోరిక పుడుతుంది.ఏదేని మత్తు దొరకని సమయంలో దీనికి అలవాటుపడిన వారు విచక్షణ కోల్పోయి ఎదుటివారిపై దాడి చేసే ప్రమాదం లేకపోలేదు.అంతేకాకుండా సైకోగా మారే అవకాశం ఉంది.

హనుమాన్ శోభాయాత్రకు భారీ భద్రత

-12కిలోమీటర్ల రూట్‌మ్యాప్‌ను పరిశీలించిన నగర సిపి ఆనంద్

ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లో శోభాయాత్ర సన్నాహక ఏర్పాట్లు పరిశీలిస్తున్న నగర సిపి సీవీ.ఆనంద్, నగర అదనపు సీపీట్రాఫిక్ సుదీర్‌బాబు, జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ బండారు శ్రీనివాస్‌రెడ్డి

చిక్కడపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: నగరంలో 6వ తేదీన నిర్వహించే హనుమాన్ శోభాయాత్ర సందర్భంగా భారీ భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు నగర పోలీసు కమిషనర్ సీవీ.ఆనంద్ అన్నారు. 12 కిలోమీటర్ల శోభాయాత్ర వెళ్ళే ప్రాంతాలను నగర అదపు పోలీసు కమిషనర్ విక్రమ్‌సింగ్ మాన్, నగర ట్రాఫిక్ అదనపు కమిషనర్ జి.సుధీర్‌బాబు, జాయింట్ పోలీసు కమిషనర్ ఎం.శ్రీనివాసులు, జాయింట్ పోలీసుకమిషనర్(స్పెషల్ బ్రాంచ్) పి.విశ్వప్రసాద్, భజరంగ్‌దళ్ రాష్ట్ర అధ్యక్షుడు శివరామ్, విశ్వహిందుపరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, రాచకొండ, సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ల పరిధిలోని డీసీపీలు, జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ బండారు శ్రీనివాస్‌రెడ్డితో పాటు ఈఎంఆర్ఐ, కంటోన్మెంట్, రోడ్లు భవనాల శాఖ, అగ్నిమాపక శాఖ, టిఎస్ఆర్‌టిసి, లైజనింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఇటీవల నగరంలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని హనుమాన్ శోభాయాత్ర సమయంలో తిరిగివచ్చే సమయంలో యువకులు పాల్గొనేవారు పాటించాల్సిన నియమ నిబంధనల గురించి పోలీసుకమిషనర్ సీవీ.ఆనంద్ సూచనలు చేశారు. పనివేళల కారణంగా సాధారణ ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు నిర్దేశించిన ఊరేగింపు మార్గాలను, మళ్ళింపులు, సమయాలను అనుసరించాలని సూచించారు. నగరంలోని శోభాయాత్ర ప్రాంతాల మీదుగా సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల ప్రాంతాల నుంచి శోభాయాత్ర కొనసాగే అవకాశం ఉంటుందని, ఇందుకుగాను విహెచ్‌పి, భజరంగ్‌దళ్ నిర్వాహకులకు పోలీసులకు సంపూర్ణసహకారాన్ని అందించాలని కోరారు. శోభాయాత్ర సాగే ఆర్టీసిక్రాస్ రోడ్స్ వద్ద నిర్మాణం జరుగుతున్న స్టీల్‌బ్రిడ్జ్ ప్రాజెక్ట్ సైట్ వద్ద క్యారేజ్ క్లియర్ చేయాలని నగర ట్రాఫిక్ అదనపు కమిషనర్ సుధీర్‌బాబు జిహెచ్ఎంసి అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇందుకు ప్రధానంగా శోభాయాత్ర సజావుగా సాగేందుకు వీలుగా చెట్లను కత్తిరించడం, శిథిలాల తొలగింపు, బారికేడింగ్‌లు, లైట్లు వేయడం, వేలాడే వైర్లను బిగించడం వంటి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతకుముందు నగర పోలీసు కమిషనర్ సీవీ.ఆనంద్ వివిధ శాఖల అధికారులతో కలిసి గౌలీగూడ రాంమందిర్, ఆర్టీక్రాస్‌రోడ్స్, పుల్లిభౌలి, వైఎంసిఏ, బైబిల్‌హౌజ్, తాడ్‌బండ్‌లోని హనుమాన్ దేవాలయం మీదుగా 12కిలోమీటర్ల మీదుగా సాగింది. జాయింట్ రూట్ ఇన్‌స్పెక్షన్ సందర్భంగా ఊరేగింపు రోజున ఎక్కడ ఆగకుండా నిర్వాహకులు పోలీసు అధికారులకు కీలకసూచనలు చేశారు. సెంట్రల్ జోన్ డీసీపీ ఎం. వెంకటేశ్వర్లు, అదనపు డీసీపీ ఆర్.రమ ణారెడ్డి, చిక్కడపల్లి ఏసీపీ యాదగిరి, చిక్కడపల్లి, ముషీరాబాద్, గాంధీనగర్ ఇన్‌స్పెక్టర్‌లు ఎన్. సంజయ్‌కుమార్, జహంగీర్ యాదవ్, ఎన్.మో హన్‌రావు, చిక్కడపల్లి డీఐ పి.నరేశ్, డిఎస్ఐ కె.శిశుపాలిరెడ్డి, అడ్మిన్ఎస్ఐ కె.వెంకటరమణ, ఎస్ఐలు సిహెచ్.నాగరాజు, ఎ.సందీప్‌రెడ్డి, జె.కి రణ్‌కుమార్, సిహెచ్. శ్రీనివాస్‌రెడ్డి, పి.అభిలాష్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా "పది పరీక్షలు"

-జిల్లావ్యాప్తంగా పరీక్ష రాసిన 68269 మంది -తొలిరోజు 670మంది విద్యార్థులు గైర్హాజరు

హైదరాబాద్, ఏప్రిల్ 3,ప్రభాతవార్త: సోమవారం ప్రారంభమైన పదోతరగతి పరీక్షలు తొలిరోజు ప్రశాంతగా జరిగాయి. ఉన్నతాధికారులు పలుసెంటర్లలో ఆకస్మిక తనిఖీలు చేశారు.జిల్లావిద్యాధికారి రోహిణి పలుసెంటర్లను సందర్శించి పరీక్ష తీరును పరిశీలించారు. హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా 68939 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 68269మంది విద్యార్థులు హాజరై ఎగ్జామ్ రాశారు. జిల్లా వ్యాప్తంగా అన్నిసెంటర్లలో కలిసి మొత్తం 670మంది విద్యార్థులు మొదటిరోజు పరీక్షకు గైర్హాజరయ్యారు. కాగా అధికారులు ఎలాంటి లోటుపాట్లకు ఆస్కారం లేకుండా సిసికెమరాల నిఘా మధ్య అత్యంత పకడ్బందీగా పరీక్షలు నిర్వహించారు. ఒక్కో పరీక్షాకేంద్రంలో 200నుంచి 240మంది పరీక్షలు రాసేలా ఏర్పాట్లు చేశారు. తొలిరోజు ఉదయం 8.30కే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. ఉదయం 9.30గంటలకు ప్రారంభమైన ఎగ్జామ్ 12.30కి ముగిసింది. పరీక్షా హాల్‌లోకి ఐదు నిమిషాలు ఆలస్యమైనా అనుమతించారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించలేదు. అలాగే ఎగ్జామ్ సెంటర్ల వద్ద 144సెక్షన్ అమలు చేశారు. పరిసర ప్రాంతాల్లోని జీరాక్స్ సెంటర్లను మూసివేయించారు.

నేడు తెరుచుకోనున్న రాయదుర్గం మెట్రో స్టేషన్ నాల్గవ గేట్

-రద్దీ వేళల్లో మెట్లు, ఎస్కలేటర్ ద్వారా స్టేషన్‌లోకి వెళ్లడం ఇక సులభతరం

హైదరాబాద్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త మండుతున్న ఎండలతో అనేక మంది మెట్రోను ఆశ్రయిస్తున్నారు. ప్రస్తుతం మెట్రో రైళ్లు ఫుల్‌కెపాసిటీతో తిరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో నిత్యం తీవ్ర రద్దీగా ఉండే రాయదుర్గం మెట్రో స్టేషన్‌ను ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు కల్పించబోతున్నారు. ఈ స్టేషన్‌లో ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్న నాల్గవ గేట్‌ను తెరవబోతున్నారు. దీంతో మరింత సౌకర్యవంతంగా, మరో ముఖ్యంగా రద్దీ వేళల్లో స్టేషన్‌లోకి వెళ్లడం సులభతరం కాబోతున్నది. హైదరాబాద్ మెట్రో రైల్‌లో అత్యంత రద్దీగా ఉండే స్టేషన్‌లలో రాయదుర్గం మెట్రో స్టేషన్ ఒకటీ, ఈ స్టేషన్ నుంచి ప్రతి రోజు సుమారు 60వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ నూతన ద్వారానికి మెట్ల మార్గంతో పాటుగా ఎస్కలేటర్ కూడా ప్రయాణికుల కదలికలకు సహాయపడతాయి. ఈ సందర్భంగా మెట్రో ఎండి ఎన్వీఎస్‌రెడ్డి మాట్లాడుతూ రాయదుర్గం మెట్రో స్టేషన్ నాల్గవ ద్వారాన్ని ప్రజలకు అంకితం చేస్తుండటం సంతోషంగా ఉందన్నారు. దీనితో ప్రయాణికులు మరింత సౌకర్యవంతంగా స్టేషన్‌లోకి వెళ్లడంతో పాటుగా మరింత మెరుగైన మెట్రో రైల్ అనుభవాలను పొందగలమని పేర్కొన్నారు. ఎల్అండ్‌టి మెట్రో రైల్ ఎండి కెవిబిరెడ్డి మాట్లాడుతూ మెట్రో ప్రయాణికుల సౌకర్యం, భద్రతకు కట్టుబడి ఉన్నామని అన్నారు. రాయదుర్గం మెట్రో స్టేషన్ నాల్గవ ద్వారా తెరవడంతో ప్రయాణికుల సమర్థవంతంగా నిర్వహించడంతో పాటుగా మా నిర్వహణ సామర్థ్యం మెరుగుపరుచుకోగలమని ఆయన పేర్కొన్నారు.

నేడు తెరవనున్న రాయదుర్గం మెట్రో స్టేషన్ నాల్గవ గేట్

కెసిఆర్ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయి : మంత్రి తలసాని

మారేడ్‌పల్లిలో కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

కంటోన్మెంట్,ఏప్రిల్ 3 ప్రభాతవార్త: తెలంగాణలో ముఖ్య మంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన ఎసంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేని విధంగా అమలౌతున్నాయని రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సోమవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని మల్టీపర్‌పస్ ఫంక్షన్ హాల్‌లో 174 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను మంత్రి తలసాని చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపడుచు పెళ్లికి లక్ష 116 ఆర్థిక ఎసహాయం అందిస్తున్న ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కిందన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలు ఆడపిల్లల కుటుంబాలకు భారం పడకుండా ఈ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. అదే విధంగా ఆసరా పింఛన్ దారులకు రూ.2 వేల 16, వికలాంగులకు 3 వేల 16 ప్రతి నెల ఆర్థిక సహాయాన్ని అందజేస్తుందన్నారు. అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలన్న లక్ష్యంతో ముఖ్య మంత్రి కేసిఆర్ ఈ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు కొంతం దీపిక, కురుమ హేమలత, కొలను లక్ష్మిబాల్‌రెడ్డి, మహేశ్వరీ, మాజీ కార్పోరేటర్లు అత్తేల్లి అరుణ శ్రీనివాస్ గౌడ్, శేషుకుమారి, మోండా డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఆకుల హరిక్రిష్ణ, సికింద్రాబాద్ ఆర్‌డిఓ వసంత కుమారి, తహశీల్దార్‌లు శైలజా, విష్ణుసాగర్, అహల్య, డి.టి.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరిపక్వత, పరిపూర్ణత సులువు కాదు

-ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి

గ్రంథాలను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి

చిక్కడపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: ఏ రంగంలోనైనా పరిపూర్ణత, పరిపక్వత సాధించడం సులువు కాదని, విశేష కృషి అవసరమని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. సోమవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జీవిఆర్ కల్చరల్ ఫౌండేషన్, శ్రీశ్యామ గాయత్రి మ్యూజిక్ అకాడమి అధినేత్రి, ప్రముఖ గాయనీ చిల్లా శివశివపార్వతి సంయుక్త ఆధ్వర్యంలో మాతృభాష సేవా శిరోమణి గుదిబండి వెంకటరెడ్డి 82వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆత్మీయ సత్కారాలు, గుదిబండి వెంకటరెడ్డి సంపాదకత్వంలో ప్రచురించిన 'తోబుట్టువులు కవితాసంకలనం ఆవిష్కరణ, అంకితోత్సవ సభ కళాపోషకులు డాక్టర్ చిల్లా రాజశేఖరరెడ్డి అధ్యక్షతన జరిగింది. శ్యామగాయత్రి మ్యూజిక్ అకాడమి డైరెక్టర్ అధినేత్రితి చిల్లా శివపార్వతి నిర్వహణలో సంగీత విభావరి అద్భుతంగా సాగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో వ్యాఖ్యానరంగంలో వ్యాఖ్యానవాచస్పతి లంకా లక్ష్మీనారాయణ, గానంలో గీతాంజలి, సాహిత్యరంగంలో విశ్వైకలకు పురస్కారాలను అందించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో రామరాజు ఫౌండేషన్(గంటూరు) చైర్మన్ రామరాజు శ్రీనివాసరావు, ప్రముఖ నాట్యగురువు బి.నిర్మలా ప్రభాకర్, డాక్టర్ ఎస్.రామచంద్రరావు, కవి సయ్యద్ జానీభాషా, యాంకర్ కల్పనారాధ,దామచర్ల శ్రీనివాసరావు, పద్మశ్రీలత తదితరులు పాల్గొన్నారు. తొలుత అకాడమి ప్రధాన కార్యదర్శి వివి.రాఘవరెడ్డి స్వాగతం పలికారు.

ఉగాది పురస్కారాలు-2023

-హాజరైన సముద్రాల వేణుగోపాలచారి, ఉప్పల శ్రీనివాస్‌గుప్త

చిక్కడపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: విద్యారత్న బింగి మలేశ్వరి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు-2023 ప్రదానోత్సవ కార్యక్రమం సోమవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాలలిత కళావేదికలో నిర్వాహక సంస్థ అధినేత బింగినరేందర్‌గౌడ్, బింగి బాలరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా మాజీ కేంద్రమంత్రి, తెలంగాణ నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి హాజరై పురస్కారాలను ప్రదానం చేసి ప్రసంగించారు. సభకు తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త, మాజీ జడ్జ్ డాక్టర్ బూర్గుల మధుసూదన్, గానసభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్దనమూర్తి, రాధాకృష్ణ కూచిపూడి న్యాట్యాలయ అధ్యక్షుడు డాక్టర్ ఎం.కృష్ణప్రియ తదితరులు పాల్గొన్నారు. బాలరత్న పురస్కారాన్ని బేబి కృష్ణయుక్త గంధంకు అందుకున్నారు.

ఒ.యూలో చారిత్రాత్మక మెట్లబావి పునరుద్ధరణ పనులు ప్రారంభం

పురాతన మెట్లబావి వద్ద చెత్తను పార వేస్తున్న వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్,రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ

తార్నాక, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: ఒ.యూలో ఉన్న 18వ శతాబ్దకాలం నాటి చారిత్రాత్మక మెట్లబావి పునరుద్ధరణ పనులను సోమవారం ప్రారంభమయ్యాయి. ఒ.యూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రాంగణంలో ఉన్న పురాతన మెట్లబావిని పునరుద్ధరించాలని మంత్రి కేటీఆర్ ఆదేశాలతో ఒ.యూ అధికారులు, హెచ్ఎండీఏ ముందు వచ్చాయి. బన్నీలాల్ పేట్ తరహాలోనే ఒ.యూలో ఉన్న మూడు బావులను పునరుద్ధరించనున్నారు. పర్యాటక కేంద్రాలను తీర్చిదిద్దేందుకు జీహెచ్ఎంసీ అధికారి కల్పనా రేమష్ బావి పనులను పర్యవేక్షించారు. నగరంలో 80కి పైగా మెట్లబావులు ఉన్నాయని వీటన్నింటిని ప్రభుత్వం అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటుందని వారు చెప్పారు. ఒ.యూలో ఉన్న మెట్ల బావులను పునరుద్ధరించేందుకు ఒ.యూ వైస్ చాన్స్‌లర్ ప్రొ.డి.రవీందర్ యాదవ్ చొరవ తీసుకోవడం అభినందనాయం అన్నారు. కార్పోరేటర్ సామాజిక భాద్యత కింద నిధులు అందిస్తున్న ఎన్జీవోలు, వాలంటరీ సమూహాలకు వారు కృతజ్ఞతలు చెప్పారు. ఈ సందర్భంగా వైస్ చాన్స్‌లర్ మెట్లబావి ఆవరణలో ఉన్న చెత్తాచెదారాన్ని అధికారులతో కలిసి తొలగించారు.ఈ కార్యక్రమంలో రిజిస్టార్ ప్రొ. లక్ష్మీనారాయణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.శ్రీరాం వెంకటేశ్, ఎడ్యూకేషన్ డీన్ ప్రొ. సత్యనారాయణ, ఎడ్యూకేషన్ ప్రిన్సిపల్ రవీంద్రనాథ్ మూర్తి, ప్రొ.మృణాళినితో పాటు పలువురు పాల్గొన్నారు.

ఒ.యూలో దొడ్డికొమురయ్య జయంతి వేడుకలు..

రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను పురస్కరించుకొని ఒ.యూ వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రిజిస్టార్ లక్ష్మీనారాయణ, ప్రొఫెసర్లు జి. మల్లేశం, రాములు, మంగునాయక్, డా. చలమల వెంకటేశ్వర్లు, డా.సయ్యదా అజీమున్నీసా, కొండానాగేశ్వర్ రావు, సిహెచ్ శ్రీనవాసులు పాల్గొన్నారు.

మళ్లీ పెరిగిన తెలంగాణ విజయపాల ధరలు

తార్నాక, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: విజయ పాలధరలు మరో సారి పెరిగాయి. ఇటీవల పాల ధరలను పెంచిన డెయిరీ తాజాగా లీటర్‌పై మరో సారి రూ.3 పెంచేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రభాభివృద్ధి సహకార సమాఖ్య ఉత్తర్వూలను జారీ చేసింది. దీంతో సామన్యాలపై మరింత భారం పడింది. టోన్డ్ మిల్క్ ధరను లీటర్‌పై రూ. 3 చొప్పున పెంచింది. గతంలో రూ. 51 నుంచి రూ. 55కు పెంచారు. తాజాగా రూ. 58కి పెంచింది. గతంలో అరలీటర్ డబుల్ టోన్డ్ మిల్క్ ధర రూ.26 కాగా పెంచిన ధరల ప్రకారం ప్రస్తుతం రూ. 27కు చేరింది. సాధరణంగా పాల ధరలను పెంచే ముందు పాడి రైతులతో సమావేశాన్ని నిర్వహిస్తుంటుంది. కాని ఈ సారి ఎలాంటి సమావేశం నిర్వహించకుండానే ధరలను పెంచి గుట్టుచప్పుడు కా కుండానే ప్రభుత్వ ఉత్తర్వూలను జారీ చేసింది. నిర్వాహణ ఖర్చులు పెరగడంతో పాటు రవాణా పాల సేకరణ ధరలు కూడా పెరగడంతో అనివా ర్యంగా ధరలను పెంచాల్సి వచ్చిందని విజయ డెయిరీ అధికారులు ఓ ప్రకటనలో వెల్లడించారు.

కుటుంబ కలహాలతో భార్యను హత్య చేసిన భర్త

మలక్‌పేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : కుటుంబ కలహాలతో భార్యను భర్త హత్య చేసిన సంఘటన చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం కమలా నగర్‌లో నివసిస్తున్న ఫిరోజ్ డెకరేష్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి భార్య ఫర్జానా, నలుగురు సంతానం ఉన్నారు. గత కొంతకాలంగా కుటుంబ కలహాలు తలెత్తడంతో సోమవారం రాత్రి ఫిరోజ్ తన భార్య ఫర్జానా (23)ను చున్నీతో గొంతును బిగించి హత్య చేసాడు. సమాచారం తెలియడంతో చాదర్‌ఘాట్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. కాగా నిందితుడు పోలీసులకు లొంగిపోయాడని సమాచారం. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నార.

బంగారం రికవరీకి వచ్చిన పోలీసులపై దాడి...నిందితుల అరెస్ట్

చాంద్రాయణగుట్ట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త ఓ ఇంట్లో బంగారం రికవరీకి వచ్చిన మైలార్‌దేవ్‌పల్లి పోలీసులపై దాడి చేసి తీవ్ర గాయాలకు గురి చేసిన సంఘటన మొఘల్‌పురా పోలీస్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. ఛత్రినాక ఇంచార్జి ఏసిపి జహంగీర్, మొఘల్‌పురా ఇన్స్పెక్టర్ శివ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..... మైలార్‌దేవ్‌పల్లి పోలీస్టేషన్‌కు చెందిన డిఐ రాజేందర్, ముగ్గురు కానిస్టేబుల్స్‌తో కలిసి పాతబస్తీ చార్మినార్ సర్దార్‌మహల్ ప్రాంతంలో ఓ ఇంట్లో ఉంటున్న సోహెల్, హఫీజ్ వద్ద ఉన్న బంగారం రికవరీ చేయడానికి వచ్చారు. పోలీసులు వస్తున్నారన్న సమాచారంతో పోలీసులు ఇంట్లోకి రాగానే ఆ ఇంట్లో ఉన్న ఖదీర్, అతని సోదరుడు పోలీసులను దొంగలు..... దొంగలు అంటూ భీభత్సం సృష్టించారు. మేము దొంగలం కాదు అని మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు ఐడి కార్డులు చూపెట్టి వారించినా వినకుండా ఆ ఇంట్లో ఉంటున్న సుమారు ఐదు, ఆరు మంది వ్యక్తులు పోలీసులను చుట్టముట్టి చితకబాదుతుండగా ఖదీర్ పరారయ్యాడు. ఈ ఘటనలో డిఐ రాజేందర్‌కు తీవ్ర గాయాలుకాగా అతని మెడలో ఉన్న బంగారు చైన్, సెల్‌ఫోన్ దొంగలించారు. మరో ముగ్గురు కానిస్టేబుల్స్‌కు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న మొఘల్‌పురా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గాయాలపాలైన పోలీసులను ఉస్మానియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. నిందితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వర్టికల్ గార్డెన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

వర్టికల్ గార్డెన్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : నల్లకుంట డివిజన్ పరిధిలోని ఫీవర్ ఆస్పత్రి బస్‌స్టాప్ వద్ద సోమవారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ వర్టికల్ గార్డెన్ పనులను పరిశీలించారు. నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పనులను వేగంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. అలాగే మొక్కల సంరక్షణ పనులు శ్రద్ధగా నిర్వహించాలని తగు సూచనలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. పనులు పూర్తయిన వెంటనే గార్డెన్‌ను ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ ఇతర ఉన్నతాధికారులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మేల్యే మాగంటి గోపినాథ్

**యూసుఫ్‌గూడ, ఏప

రైతులకు ఒకేసారి రెండులక్షల రుణమాఫీ

-కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిములుగౌడ్

ప్రజలకు వివరిస్తున్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు.

**బొంరాస్‌పేట్,ఏప్రిల్2,ప్రభాతవార్త ఃఃః

ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

మైలార్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో సోమవారం ప్రశాంతంగా పదివ తరగతి పరీక్షలు జరిగాయి.సర్కిల్ పరిధిలోని 19 పరీక్షా కేంద్రాలలో 4355 మంది విద్యార్దులు పరీక్షలు రాయాల్సి ఉండగా 32 మంది గైరుహాజరయ్యారు.రాజేంద్రనగర్ మండల విద్యాఖాధికారి డి.రామిరెడ్డి పరీక్షా కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లును పర్యవేక్షించారు.కాగా 3వ తేదీ నుంచి ప్రారంభమైన పదోతరగతి పరీక్షలు ఈ నెల 13వ తేదీ వరకు జరగనున్నాయని విద్యాశాఖాధి కారి రామిరెడ్డి తెలిపారు.పరీక్షా కేంద్రాలలో విద్యార్దులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్ని ఏరా ్పట్లు చేశామని ఆయన తెలియజేశారు.

మారేడ్‌పల్లి జోన్‌లో...

కంటోన్మెంట్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: మారేడ్‌పల్లి జోన్ పరిధిలో 10వ తరగతి పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరిగాయని, ఉప విద్యా శాఖ అధికారి బాలు నాయక్ తెలిపారు. మారేడ్‌పల్లి జోన్ పరిధిలోని 28 సెంటర్లలో 5,261 మంది విద్యార్థులు హాజరు కావాలి ్ఉండగా 5,245హాజరైయ్యారని, 16 మది గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు. .

సమస్యల పరిష్కరానికి కృషి :లాస్యనందిత,నివేదిత

బేగంపేట ఏప్రిల్ 3, ప్రభాతవార్త : కంటోన్మెంట్ నియోజకవర్గంలోని ప్రతి వార్డును సుందరంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సహాయ సహకారాలతో ముందుకు వెళతామని, ఆయా వార్డుల్లోని సమస్యలను పరిష్కరించేదిశగా కృషి చేస్తామని దివంగత కంటోన్మెంట్ ఎమ్మెల్యే కుమార్తెలు లాస్య నందిత,నివేదితలు అన్నారు. సోమవారం కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని రెండవ వార్డు సిల్వర్ కాంపౌండ్, రసూల్‌పురా, 105గల్లీ,తదితర ప్రాంతాల్లో బీఆర్ఎస్ నాయకులతో కల్సి వారు పర్యటించి ప్రజల నుంచి సమస్యలు తెల్సుకున్నారు. ముఖ్యంగా సీసీ రోడ్లు,తాగునీరు,డ్రైనేజీ పైపులైన్ల తదితర సమస్యలు ప్రజలు వారికి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటోన్మెంట్ అంటే తమ తండ్రి సాయన్నకు ఎంతో ప్రేమ అని,నియోజకవర్గ ప్రజల కోసం ఆయన ఎంతో తపన పడేవారని అన్నారు.నియోజకవర్గం కంటోన్మెంట్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్,మంత్రి కేటీఆర్‌ల సహకారంతో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని,ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచారని, ఆయన అకాల మరణం తమతో పాటు నియోజకవర్గ ప్రజలకు ఎంతో లోటన్నారు. ఆయన మారు ్గ అభివృద్ధిని కొనసాగించేందుకు తమకు వీలైనంత వరకు అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు.ప్రజలు తమ దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను ఆయా శాఖల అధికారుల దృష్టికి తీసికెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.బీఆర్ఎస్ నాయకులు, 2వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రగతినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో 'పోషణ పక్షం'

నిజాంపేట్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ పక్షం కార్యక్రమం చివరి రోజును కుత్బుల్లాపూర్ నయోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కార్పొరేటర్లు మాట్లాడుతూ చిరు ధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, వాటిని చిన్నప్పటి నుంచే పిల్లలకు అలవాటు చేస్తే ఆరోగ్యంగా ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మార్తా వాణి, శ్రీరాములు, ఐసీడీఎస్ మేడ్చల్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ సీడీపీఓ కే.వి.పి.ఉదయశ్రీ, సూపర్‌వైజర్ రేణుక, మంజుల, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో క్రీడాల్లోనూ ప్రతిభకనబర్చాలి

కంటోన్మెంట్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతో క్రీడా రంగాల్లో ప్రతిభకనబర్చాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. తెలంగాణ చెస్ అసోసియేషన్, మేడ్చెల్ జిల్లా చెస్ అసోసియేషన్‌ల సంయుక్త అధ్వర్యంలో తెలంగాణ చెస్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో మేడ్చెల్ జిల్లాలో ఇటీవల నిర్వహించిన అండర్-17 బాలబాలికల చెస్ ఛాంపియన్ పోటీల్లో బాలికల విభాగంలో ఎస్.వి. జైన్, ప్రనేయ్ ఆకుల చెస్ ఛాంపియన్‌షిప్ రాష్ట్రస్థాయి చెస్ పోటీల్లో బోయిన్‌పల్లిలోని సిఎంఆర్ హై స్కూల్ ప్రాంగణంలో జరిగిన పోటీల్లో 52 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న విజేతలకు జంపన ప్రతాప్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ ప్రతినిధులు బి.ప్రసాద్, సి.ఎం. ఆర్.స్పోర్ట్ ్స అకాడమీ కోచ్ సుధీర్, పియుటీలు దాస్, శ్రీధర్ యాదవ్, రాజేశ్‌కుమార్, లలిత, వాని,జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలి: కావ్య కిషన్ రెడ్డి

అడ్డగుట్ట,ఏప్రిల్ 3 ప్రభాతవార్త: మహిళలు విద్యాపరంగా అభివృద్ధి చెంది సమాజాభివృద్ధికి పాటుపడాలని ఏబివి.పౌండేషన్ చైర్ పర్సన్ కావ్య కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక ఆధ్వర్యంలో ఈ స్ట్ మారేడ్‌పల్లిలో నిర్వహించిన శిక్షణకేంద్రంలో టైలరింగ్, మగ్గం, బ్యూటిషన్‌లో శిక్షణ పొందిన 300 మంది మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీకార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళలు వంటింటికే పరిమితంకాకుండా అన్నిరంగాల్లో ప్రతిభకనబర్చాలన్నారు.

ఎఎఎంలు తక్షణమే రెగ్యులరైజ్ చేయాలి

సైఫాబాద్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా 2003, 2009 నుంచి పనిచేస్తున్న 700 మంది యురోపియన్ కమీషన్(ఈసి) ఏఎన్ ఎంలను ఏలాంటి షరుతులు, పరీక్షలు లేకుండా జివొ నెంబరు 16లో చేర్చి తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి.యూసఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం కోఠిలోని హెల్త్ అండ్ మెడికల్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమీషనర్ కార్యాలయం ఎదుట వందలాది మంది ఏఎన్ఎంలు నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. 2002లో డిఎస్సీ రాత పరీక్ష రాసి మెరిట్ ప్రకారం రూల్ ఆఫ్ రిజర్వేషన్‌లో అన్ని నిబంధనలను పాటిస్తూ, రోస్టర్ విధానాన్ని పాటిస్తూ వారిని ఎంపికచేయడం జరిగిందన్నారు. అలా ఎంపికైన వారందరూ ప్రస్తుతం లక్ష రూపాయలు వేతనం పొందుతున్నారని, కాని ఈసి ఏఎన్ఎంలు మాత్రం ఇంకా కాంట్రాక్ ఉద్యోగిగా వేతనం 27,000 పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బడ్జెట్‌తో ముడిపెట్టకుండా నాలుగైదు నెలలకొకసారి వేతనాలు చెల్లించడం సరికాదన్నారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజలందరికి తలలో నాలుకగా వ్యవహరిస్తూ మాతా శిశు సంరక్షణ ఆసుపత్రి ప్రసవాలు, సంక్రమిత వ్యాధుల నిరూ ్మలనకు వారు తీవ్రంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ మాట్లాడుతూ

ధర్నాలో ప్రసంగిస్తున్న ఎం.డి.యూసఫ్

ఇదే పనిచేస్తున్న మెయిల్ కార్మికులకు నెలకు 41 వేలు చెల్లిస్తూ వీరికి మాత్రం 27 వేలు ఇవ్వడం నిజంగా వివక్ష చూపించడమేనని ఆరోపించారు. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. తక్షణమే ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ ధర్నాలో ఎఐటియుసి రాష్ట్ర సమితి సభ్యుడు తోట రామాంజనేయులు, ఏఎన్ఎంలు టి.మంజుల, ఎం.విజయలక్ష్మి, హసీనా, జి.అనిత, టి.అమృత, ఆర్.రాజ్యలక్ష్మి, సులోచన, ధనలక్ష్మి, రూప, భారతి, వసంత, సంపూర్ణ పాల్గొన్నారు.

ఆక్రమంగా చేపట్టిన నిర్మాణం

ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు

నిజాంపేట్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో పలు డివిజన్లలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నా ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నెంబర్191 ప్రభుత్వ స్థలాన్ని కొందరు కబ్జాదారులు ఆక్రమించుకొని గుట్టుచప్పుడు కాకుండా నిర్మాణాలు చేపట్టారు. కార్పొరేషన్ పరిధిలోని ఏదో ఒక ప్రాంతంలో ప్రభుత్వ స్థలం కబ్జాకు గురవుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు చూసిచూడనట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రజాప్రతినిధులు, అధికారుల కనుసన్నల్లోనే ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయని, ఒక వేళ వారి ప్రమేయం లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకొని అక్రమంగా కట్టిన నిర్మాణాలను కూల్చేవారని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈ ఆక్రమణలను అరికట్టకపోతే ప్రభుత్వ స్థలాలన్ని కబ్జాదారుల కో రల్లో చిక్కుకునే ప్రమాదం ఉందని, ఇప్పటికైనా సంబందిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించిన కార్పొరేషన్ పరిధిలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను వెంటనే కూల్చివేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

పరశరాములు సేవలు మరువలేనివి

కంటోన్మెంట్,ఏప్రిల్ 3 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు ఉద్యోగులకు, ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం 23 సంవత ్సరాల పాటు పరశరాములు చేసిన సేవలు అమోఘమని కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్‌నాయక్ తెలిపారు. బోర్డులో పనిచేస్తున్న యూడిసి పరశరాములు సమాజ సేవకు, రాజకీయాల్లో రంగప్రవేశం చేసేందుకు తమ ఉద్యోగానికి విఆర్ఎస్ తీసుకున్న సందర్భంగా సోమవారం కంటోన్మెంట్ బోర్డు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అభినందన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కంటోన్మెంట్ బోర్డులో పనిచేస్తున్న గ్రూప్ డి ఎంప్లాయిస్‌కి హెల్త్ ఇన్సూరెన్స్, ఉద్యోగుల జీతభత్యాల పెరుగుదలకు ఆయనచేసిన సేవలు మరువలేనివన్నారు. పరశరాములు మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డును దేవుడిగా భావిస్తానన్నారు. ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకే ఉద్యోగానికి రాజీనామాచేశానన్నారు. ఇకనుంచి రాజకీయాల్లోకి వెళ్లి ప్రజలకు సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఈఓ విజయ్‌కుమార్ బాలన్ నాయర్, కంటోన్మెంట్ బోర్డుల్లోని వివిధ విభాగాల సూపరిండెంట్‌లు గోపాల క్రిష్ణదాస్, ఎం.దేవేందర్, నర్సింగ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆకుల మహేందర్, మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక,కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్‌లతో పాటు బిజెపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని పరశరామ్‌కు శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 3, ప్రభాతవార్త : ప్రజా సమస్యలు పరిష్కరించేందుకుప్రభుత్వం పనిచేస్తుందని కార్పొరేటర్ సబీహాగౌసుద్దీన్ అన్నారు. సోమవారం డివిజన్ పరిదిలోని వివేకానంద నగర్ కాలనీ రోడ్ నెంబర్ 3లో పాదయాత్ర నిర్వహించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే నిదులు కేటాయించి కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి సిసిరోడ్డు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేస్తున్నామన్నారు. స్థానిక ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు సహాయ సహకారాలతో కోట్లాది రూపాయల నిధులతో డివిజన్ పరిదిలోని బస్తీల కాలనీలను ఆదర్శవంతంగా తీర్చి దిద్దడం జరుగుతుందన్నారు. అనంతరం ఎస్‌బిఐ బ్యాంకు కాలనీలో ఎన్‌వి కింగ్స్ కిచెన్‌ను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం మైనార్టీసెల్ అధ్యక్షులు ఎమ్‌డి గౌసుద్దీన్, డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు లింగాల ఆయిలయ్య, ప్రధాన కార్యదర్శి పిల్లితిరుపతి, కోఆర్డినేటర్ వీరారెడ్డి, రోనంకి జగన్నాధం, సింగం శ్రీనువాస్, యోగిరాజు స్వామి, జ్ఞానేశ్వర్, రవిందర్‌రెడ్డి, నర్సింహరాజు, సి.బ్రహ్మ, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మూసాపేట, ఏప్రిల్ 03, ప్రభాతవార్త : కాలేజ్ ఇంటర్‌షిప్ కోసం వచ్చిన యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కొండాపూర్ మండలం, చేగుంట, మెదక్ జిల్లాకు చెందిన దోసల వెంకటయ్యకు పెద్ద కుమారుడు దోసల రాకేష్, చిన్న కుమారుడు దోసల రాజేష్ ఇద్దరు సంతానం కలరు. చిన్న కుమారుడు దోసల రాజేష్ (21) బి.ఎస్‌సి 2వ సంవత్సరం చదువుతున్నాడు. తన కాలేజ్ ఇంటర్‌షిప్ కోసం సోమవారం మద్యాహ్నం 1గంటలకు హైదరాబాద్‌కు వచ్చాడు. స్నేహితుడైన దానియల్ నివాస రూమ్‌లో ఉంటున్నాని తన అన్న రాకేష్‌కి ఫోన్ చేసి తెలిపాడు. అదేరోజు రాత్రి 11:30 గంటలకు కూకట్‌పల్లి పోలీస్ వారు ఫోన్ చేసి కూకట్‌పల్లి మెట్రో స్టేషన్ క్రింద పిల్లర్ నెంబర్ 804 వద్ద మోటర్ సైకిల్ నెంబర్ టిఎస్ 15 ఎఫ్‌జె 8731గల బండిపై ఒక్కడే ఫుడ్ పార్శిల్ కోసం వెల్తుండగా వెనుక నుండి వేగంగా ప్రయివేట్ ట్రావెల్ బస్సు నెంబర్ టిఎస్ 08 యుఎల్ 0242 ఒక్కసారిగా వెనుక నుండి డీ కొట్టడంతో బస్సు యొక్క ముందు టైర్లకింద పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. అజాగ్రత్తగా, అతివేగంగా డ్రైవింగ్ చేసిన డ్రైవర్‌పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు కూకట్‌పల్లి పోలీసులను కోరారు. ఈ మేరకు కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ఘనంగా ఇగ్నో స్నాతకోత్సవం

సైఫాబాద్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: ప్రపంచంలోని అతి పెద్ద విశ్వవిద్యాలయమైన ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) తన 36వ స్నాతకోత్సవాన్ని సోమవారం ఢిల్లీలోని ప్రధాన కార్యాలయంలో నిర్వహించి దేశవ్యాప్తంగా 2,79,918 డిగ్రీ, డిపొమా సర్టిఫికేట్ స్నాతకోత్సవ డిగ్రీల ప్రదానోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ముఖ్యఅతిథిగా పాల్గొని స్నాతకోత్సవాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ దూరవిద్యా విధానంలో ఇగ్నో చేస్తున ్న సేవలను ప్రసంసించారు. ఇగ్నో వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ జి.నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ ఇగ్నో దేశాభివృద్ధిలో తనవంతు పాత్రను పోషిస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఇగ్నో ప్రతినిధి బృందం నిజాం కళాశాలలో స్క్రీన్ పై ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఇగ్నో హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రంలో ప్రాంతీయ స్నాతకోత్సవం నిజాం కళాశాలలో ఘనం గా జరిగింది. స్నాతకోత్సవంలో పాల్గొన్న రెవిన్యూ, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమీషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ ఇగ్నో నూతన విద్యా విధానంలో అందిస్తున్న వివిధ రకాలైన ప్రోగ్రాం లు, విద్యార్థులను ఉన్నతపౌరులుగా తీర్చిదిద్దడంతోపాటు ఆనేక రంగాల్లో విద్యా అవకాశాలను కల్పిస్తున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రానికి సంబం ధించి 2093 డిగ్రీ, డిప్లొమా సర్టిఫికేట్ స్నాతకోత్సవ డ్రిగ్రీలను ప్రదానం చేశారు.ఇగ్నో హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రం ఇంచార్జి రీజినల్ డైరెక్టర్ డా.కె.రమేష్ వార్షిక నివేదికను ప్రకటిస్తూ హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రం ప్రతి కాన్వకేషన్‌లో బంగారు పతకాలను సాధించడంతోపాటుగా దేశవ్యాప్తంగా అందిస్తున్న ఆనేకరకాల నూతన ప్రోగ్రాంలను తెలంగాణ ప్రాంత విద్యార్థు లకు అందుబాటులోకి తేవడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నదని వివరించారు.కార్యక్రమంలో ప్రాంతీయ సహాయక సంచాలకులు డా.రాజు బోళ్ల, డి.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

వీధులను పరిశుభ్రంగా ఉంచాలి:కార్పొరేటర్

హైదరాబాద్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: డివిజన్‌లోని ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత సిబ్బంది పై ఉందని, వీధులను పరిశుభ్రంగా ఉంచాలని హిమాయత్ నగర్ డివిజన్ కార్పోరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ చెప్పారు. సోమవారం ఆమె డివిజన్‌లోని పలు బస్తీలలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా స్రీట్ నెంబర్ 6, 7లలో పర్యటిస్తుండగా మట్టికుప్పలు అధికంగా కనిపించడంతో అప్పటికప్పుడు ఆమె మున్సిపల్ సిబ్బందికి ఫోన్ చేసి సబ్బింది సహాయంతో మట్టి కుప్పలను ఎత్తించడం జరిగింది. చెత్త కుప్పులుగాని, మట్టి కుప్పలుగాని కనిపించకుండా ఎప్పటికప్పుడు ఎత్తివేయాలని ఆమె సిబ్బందికి సూచించారు.

కబ్జాదారుల మాటలు నమ్మి మోసపోవద్దు

హైదరాబాద్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: అంబర్‌పేట నియోజకవర్గంలోని గోల్నాక డివిజన్‌లోగల కమలానగర్‌లో ఉన్న మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని అమ్ముతున్నామని కొంత మంది భూకబ్జాదారులను పేదలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని గోల్నాక డివిజన్ కార్పోరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. భూకబ్జాదారుల మాటలు విని పేద ప్రజలు మోసపోవద్దని ఆమె సూచించారు. ఆ భూమి బఫర్ జోన్‌కు సంబంధించినదని, ఈ విషయంపై రాష్ట్ర మంత్రులు కెటిఆర్, టి.హరీష్‌రావులతో చర్చించి కెసిఆర్ పేరిట పార్కును అభవృద్ధి చేసుకుందామని ఆమె తెలిపారు. ఈ మేరకు ఈ భూమి విషయంపై ఆమె ఎంఆర్ఓను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎంఆర్ఓ లలిత మాట్లాడుతూ ఆ భూమిని ఎవరూ కబ్జా చేయకుండా ఉండేందుకు అక్రమ కట్టడాలు జరగకుండా ఉండటానికి త్వరలో ఎఫ్‌టిఎల్ బోర్డును ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బఫర్ జోన్‌లో అక్రమ కట్టడాలు కడితే సహించేది లేదని హెచ్చరించారు.

అడ్డగుట్ట డివిజన్‌లో డ్రైనేజీ, మంచినీటి సమస్యను పరిష్కరించాలి : హంసరాజ్

అడ్డగుట్ట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:

అడ్డ ్గుట్ట డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న మంచినీరు, సివరేజ్ పైప్‌లైన్ పనులను వేగవంతం చేయాలని కోరుతూ సోమవారం అడ్డగుట్ట బిజెపి నాయకులు జి.హంసరాజ్, గెల్లు ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ జలమండలి జిఎం రమణా రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వేసవి కాలాన్ని దృష్టిలోఉంచుకొని మంచినీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న పనులన్నీ పూర్తి చేయాలని జిఎం దృష్టికి తెచ్చారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు హంసరాజ్ తెలిపారు.

సమాజసేవలోనే నిజమైన సంతృప్తి : శ్రీనివాస్

హైదరాబాద్, ఏప్రిల్3,ప్రభాతవార్త: నిస్వార్థంగా చేసే సేవలోనే నిజయమైన ఉంటుందని తెలంగాణ ట్రేడ్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వినికిడి సమస్యతో బాధపడుతున్న 1.50లక్షల మందికి వినికిడి యంత్రాలు అందజేసి దాతృత్వం చేటుకున్న నీలపు వెంకటరత్నాన్ని ఘనంగా సన్మానించారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఎంతోమందికి సేవాకార్యక్రమాలను నిర్వహించిన వెంకటరత్నాన్ని సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. వెంకటరత్నం మాట్లాడుతూ సమాజానికి సేవలు చేయాలని నిర్ణయించుకుని లక్షాయాభైవేలమందికి వినికిడి యంత్రాలను అందించగా ..గిన్నిస్‌బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం లభించిందని చెప్పారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్‌లో తమ సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించినట్లు వెంకటరత్నం తెలిపారు.

తాగునీటి సమస్య లేకుండా చర్యలు

అల్వాల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: వేసవిలో మంచినీటి సమస్య రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం డివిజన్ పరిధిలోని ఎంఇఎస్ కాలనీ జలమండలి అధికారులుతో కలిసి ఆమె పాదయాత్ర చేయడం జరిగింది. మంచినీటి సమస్యలను తీర్చాలని కాలనీ వాసులు కార్పొరేటర్‌ను కోరారు. సాధ్యమైనంత త్వరలో సమస్యను పరిష్కరిస్తామని జలమండలి జిఎం సునీల్ మేనేజర్ మల్లిఖార్జున్‌లు హామీ ఇచ్చారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్

అఫ్జల్‌గంజ్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:

పెరుగుతున్న జనాభా అనుగుణంగా పురానా పూల్ డివిజన్‌లోని పలు ప్రాంతాలల్లో మురుగునీటి, మంచినీటి పైపులైన్ నిర్మాణ పనులను చేయించడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మజ్లీస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HONOURABLE DEBTS RECOVERY TRIBUNAL-II, 1st Floor, Triveni complex, Abids, Hyderabad.

O.A.NO. 460 OF 2022

Between :
Bank of India, Bachupally Branch, Rep.by its constituted attorney ....Applicant
AND
Sri Kalidendi Venkata Satyanarayana Raju and Others .....Defendants
To
1. Sri Kalidindi Venkata Satyanarayana Raju, (KVSN Raju) S/o K.Satyanarayana Raju, Aged about 84 Years, R/o Flat No.301, 3-3-6/301, Badhram Green Homes Satyam Heights, Bachupally, Karwan, Hyderabad- 500090. (Def.No.1)
2. Sri Kalidindi Sundara Rama Raju, S/o Sri K.Suryanarayana Raju, R/o H.No.6-113, Shankar Nagar, Peerzadiguda, Near Uppal Bus Depo., Uppal, Hyderanad – 500039. (Def.No.2)
3. Smt Kalidindi Janaki, W/o KVSN Raju, R/o Flat No.301, 3-3-6/301, Badhram Green Homes, Satyam Heights, Bachupally, Karwan, Hyderabad- 500090. (Def.No.4)
4. Ms.Kalidindi Rukmini Sri Venkata Lakshmi, D/o kalidindi Venkata Srinivas Sampath Varma, R/o Flat No.301, 3-3-6/301, Badhram Green Homes, Satyam Heights, Bachupally, Karwan, Hyderabad- 500090. (Def.No.6)

Whereas, OA No.460/2022 was listed before the Registrar on 21-03-2023.
Whereas, this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.2,91,95,483 ps. (Application along with copies of documents etc., annexed).
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:-
(i)to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii)to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii)you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv)you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal.
(v)You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before the Registrar on 04-05-2023 at 10.30A.M., failing which the application shall be heard and decided in your absence.
Given under my hand and seal of the Tribunal on this the 3rd day of April, 2023
(By Order of the Tribunal)
REGISTRAR
DEBTS RECOVERY TRIBUNA-II,
1st FLOOR, TRIVENI COMPLEX
ABIDS, HYDERABAD.

వార్త CLASSIFIEDS

CHANGE OF NAME

★ నేను, శ్రీమతి సోఫి పన్హాని W/o. లేట్ బ్రిగేడియర్ ఎమ్.ఎల్.పన్హాని R/o ఇం.నం.33-90-4/1 ఎస్‌వి ఆఫీసర్స్ కాలనీ, ఆర్.కె.పురం, బేతల్ పర్చిదగర, హైదరాబాద్, తెలంగాణ 500056. నా పేరును అన్ని రికార్డు ప్రయోజన నిమిత్తం Mrs. Sophy Panhani గా కాకుండా Mrs.Sophi Panhani గా సవరింపుతో కరెక్ట్ చేసుకొంటున్నాను.
(Ro.No. 063455)

TOP BANK LOAN JOBS

★ Top

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం



హాథ్‌సే హాథ్‌జోడో కార్యక్రమంలో మల్‌రెడ్డి రంగారెడ్డి, జైపాల్‌రెడ్డి

హయత్‌నగర్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: అటు కేంద్రంలో బీజేపీ, ఇటు రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీలు ప్రజావ్యతిరేక పాలన కొనసాగిస్తున్నాయని... రానున్న ఎన్నికల్లో రెండు ప్రభుత్వాలను గద్దెదింపి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. హాథ్‌సే హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పసుమాముల, కళానగర్‌లో ఆదివారం రాత్రి పార్టీ మున్సిపాలిటీ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్‌రెడ్డిఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడి పేద, మధ్యతరగతి ప్రజలు కట్టిన పన్నుల సొమ్మును ఆదాని, అంబానీలకు దోచిపెడుతున్నాడని విమర్శించారు. మతతత్వాన్ని రెచ్చగొడుతూ పాలన సాగిస్తున్నారన్నారు. కేసీఆర్ కుటుంబం ప్రాజెక్టుల నిర్మాణం పేరిట లక్షల కోట్ల అవినీతి సొమ్మును వెనుకేసుకుంటోందన్నారు. మహిళలపై దాడులు పెరిగిపోయాయని, శాంతి భద్రతల పరిరక్షణలో విఫలమయ్యారని తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యే భూకబ్జాలు పెరిగిపోయాయన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి పార్టీశ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో వైస్‌ఛైర్‌పర్సన్ చామ సంపూర్ణావిజయ్‌శేఖర్‌రెడ్డి, నాయకులు ఈసీశేఖర్‌గౌడ్, కొత్తకూర్మ మంగమ్మ, శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

లీకేజీలు, స్కాముల పేరుతో కెసిఆర్ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు : దేప

మంత్రి సబితారెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న భాస్కర్‌రెడ్డి తదితరులు

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : బంగారు తెలంగాణ చేస్తామని అధికారంలోకి వచ్చిన సిఎం కేసీఆర్ రాష్ట్రంలో లీకేజీలు, స్కాములు చేసి రాష్ట్రాన్ని పూర్తిగా దోచుకుంటున్నారని టీపీసీసీ సబ్యుడు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి ఆరోపించారు. పేపర్ లీకేజీలను నిరసిస్తూ సోమవారం కొత్తపేట చౌరస్తాలో మంత్రి సబిత దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి సబిత రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీతో వేలాది మంది నిరుద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పదవ తరగతి పేపర్ లీకేజీతో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని ఆవేదన వ్యక్తంచేశారు. లీకేజీలకు బాధ్యత వహిస్తూ మంత్రి సవిత వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిట్ట ఉపేందర్ రెడ్డి, గట్ల రవీంద్ర, పున్న గణేష్‌నేత, సురేష్, ధన్‌రాజ్‌గౌడ్, కృష్ణారెడ్డి, మహేందర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

పల్లె పల్లెకి ఓబిసి - ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న బిజెపి నాయకులు

మలక్‌పేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : పల్లె పల్లెకి ఓబిసి - ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, భాగ్యనగర్‌జిల్లా ఓబిసి అధ్యక్షుడు పెండెం లక్ష్మణ్, కార్పొరేటర్లు బొక్క భాగ్యలక్ష్మి, కొత్తకాపు అరుణరవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి లింగాల హరిగౌడ్, మలక్‌పేట ఓబిసి కన్వీనర్ గంగిశెట్టి రాజేష్‌ల ఆధ్వర్యంలో మలక్‌పేట సలీంగనర్‌లోని బిజెపి భాగ్యనగర్ జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 6వ తేదీనుండి 14వ తేదీవరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకారం శ్రీనివాస్, గణేష్, లక్ష్మణ్, అరవింద్, మనోజ్, నవీన్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్థిపన్ను చెల్లించి అభివృద్ధికి సహకరించండి

హయత్‌నగర్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: సకాలంలో ఆస్థి పన్ను చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని పెద్దఅంబర్‌పేట మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరెడ్డి మున్సిపల్ ప్రజలను ఒక ప్రకటనలో కోరారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఏప్రిల్ 30 లోపు ఆస్థిపన్ను చెల్లించిన వారికి ప్రభుత్వం 5 శాతం రాయితీ కల్పించినట్లు వివరించారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పన్నులను చెల్లించాలని ఆయన సూచించారు.

కనుల పండువగా నారాయణ ఒలంపియాడ్ స్నాతకోత్సవం

బహుమతులు అందుకుంటున్న వక్తృత్వ పోటీల విజేతలు

సరూర్‌నగర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: మీర్‌పేట్ నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో స్నాతకోత్సవ వేడుకలు కనుల పండువగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులుగా హాజరైన డిజిఎం గోపాల్‌రెడ్డి, ఎజిఎం రవీంద్రబాబులు జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. స్నాతకోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కాగా స్నాతకోత్సవాన్ని పురస్కరించుకొని నారాయణ వనస్థలిపురం జోన్ స్థాయిలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలను నిర్వహించగా మీర్‌పేట్, జల్‌పల్లి, ఆర్‌కెపురం, వనస్థలిపురంశాఖల విద్యార్థులు తమ ప్రతిభ చాటారు. అనంతరం విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. స్థానిక ప్రిన్సిపాల్ బాబ్జి ఆధ్వర్యంలో నిర్వహించిన స్నాతకోత్సవ వేడుకల్లో శివరంజని, శ్రీవల్లి, మనోహర్‌రెడ్డి, మహేశ్వరి, వాణి, ఎఒ మాధవి, డీన్ రాజేందర్, వైస్ ప్రిన్సిపాళ్ళు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందించాలి : ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే బేతి, కార్పొరేటర్ గీత తదితరులు

ఉప్పల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : ఉప్పల్ నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధిపై కార్యకర్తలు విస్తృత్తంగా ప్రచారం చేయాలని ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం చిలుకానగర్ డివిజన్ అధ్యక్షుడు పల్లె నర్సింగ్‌రావు అధ్యక్షతన జరిగిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, మాజీ ఎంబిసి ఛైర్మన్ తాడూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చిన్న చిన్న తగాదాలు ఉన్నప్పటికి కార్యకర్తలంతా ఒక్కతాటిపై ఉండాలని, కలిసికట్టుగా ఉండి బిఆర్ఎస్ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని కోరారు. కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలలో కనివిని ఎరుగని రీతిలో ఉప్పల్ అభివృద్ధి చెందిందని, ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పార్టీ కోసం పనిచేస్తున్న నేతలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని పలువురు నేతలు సూచించారు. ఎమ్మెల్యే బేతి సమక్షంలో పలువురు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్‌ముదిరాజ్, వెంకటేశ్వరరెడ్డి, లేతాకుల రఘుపతి రెడ్డి, గడ్డం రవికుమార్, భాస్కర్‌రెడ్డి, పిట్టల నరేష్, ఈరెల్లి రవీందర్‌రెడ్డి, కొంపల్లి రవీందర్, మధుసూధన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికబద్ధంగా అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే బలాల

అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బలాల

మలక్‌పేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : మలక్‌పేట నియోజకవర్గంలో ప్రణాళికబద్ధంగా అభివృద్ధిపనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే అహ్మద్‌బలాల పేర్కొన్నారు. చంచల్‌గూడ చావుని డివిజన్‌కు సంబంధించి వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే డివిజన్ కార్పొరేటర్ సాలం షాహిద్‌తో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వివిధ అంశాల గురించి ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ వేగవంతంగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని సూచించారు. త్వరలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రణాళికలు రూపొందించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఇఇ రాధిక, డిఇ హనుమంతరెడ్డి, అధికారులు ఫయీం, ప్రకాష్, సునీత, మల్లికార్జున్, వెంకన్న, గోవింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ జయంతి శోభాయాత్ర విజయవంతం చేయాలి : రాధా



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే శోభాయాత్రను విజయవంతం చేయాలని ఆర్కేపురం డివిజన్ కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి కోరారు. ఈనెల 6వ తేదీన ఆర్కెపురం డివిజన్ నుండి వీరహనుమాన్ విజయయాత్ర ప్రారంభం అవుతుందని సోమవారం ఆర్కేపురం బిజెపికార్యాలయంవద్ద కార్పొరేటర్ శోభాయాత్ర పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హనుమాన్ భక్తులు శోభాయాత్రలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ధీరజ్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రధానకార్యదర్శి పిట్ట ఉపేందర్‌రెడ్డి, రాములుయాదవ్, సుదర్శన్, వెంకట్‌రెడ్డి, వెంకటేష్‌యాదవ్, రమాకాంత్, రమేష్‌గౌడ్, సంజయ్ పాల్గొన్నారు.

నాసా ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్‌మెంట్ పోటీల్లో ప్రపంచ చాంపియన్‌గా శ్రీచైతన్య

తార్నాక, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: అమెరికా నాసా వారి ఎన్ఎస్ఎస్ స్పేస్ సెటిల్మెంట్ పోటీల్లో వరుసగా 5వ సారి ప్రపంచ చాంపియన్‌గా శ్రీ చైతన్య స్కూల్ నిలిచిందని శ్రీ చైతన్య స్కూల్స్ నల్లకుంట జోన్ ఏజీఎం సతీష్ పేర్కొన్నారు. ప్రపంచం నలుమూలల నుంచి సూమారు 30కి పైగా దేశాలు ఈ పోటీల్లో పాల్గొన్నారు. అందులో భారత్‌ను నెంబర్ వన్ స్థానంలో శ్రీ చైతన్య విద్యార్థులు నిలబెట్టారని ఏజీఎం సతీష్ పేర్కొన్నారు. నాసావారి ఎన్ఎస్ఎస్ పోటీల్లో ప్రపంచ వ్యాప్తంగా ఎంపికైన 138 ప్రాజెక్టుల్లో 89 ప్రాజెక్టులు భారత్‌నుంచి ఎంపికయ్యాయని ఇందులో 54 ప్రాజెక్టులు శ్రీ చైతన్య నుంచి ఎంపికయ్యాయని ఈస్కూల్ డైరెక్టర్ సీమ పేర్కొన్నారు. ఈ సందర్భంగా 3 బ్రాంచీల విద్యార్థులకు ఆయన తార్నాకలోని స్కూల్లోల్లో పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటీలవ్ జోనల్ డీన్ సనంజీ, జోనల్ కోఆర్డినేటర్ వేణు, మధు, నాసా ఇంచార్జులు స్రవంతి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మీర్‌పేట్ తిరుమలహిల్స్‌లో కంటి వెలుగు

సరూర్‌నగర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 26వ డివిజన్‌లో సోమవారం కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభమైంది. స్థానిక తిరుమలహిల్స్ కాలనీల రోడ్ నెంబర్ 10లో ఏర్పాటు చేసిన ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ పెండ్యాల నర్సింహ ప్రారంభించారు. అనంతరం ఆయన కంటి పరీక్షలను పర్యవేక్షించి అవసరమైన వారికి కంటి అద్దాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదురోజులపాటు జరిగే ఈ కార్యక్రమాన్ని డివిజన్‌లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 9వ డివిజన్ కార్పొరేటర్ పెండ్యాల శివపార్వతి, కాలనీ అధ్యక్షుడు రాము, రఘు, సతీష్‌లతో పాటు నాయకులు సూల ప్రభాకర్, బెల్లంకొండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇంటి స్థలాలు: కొత్త మనోహర్‌రెడ్డి

సరూర్‌నగర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గంలో స్వంత ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించి తన స్వంత భూమి నుండి ఇంటి స్థలాలను కేటాయిస్తున్నాని కెఎంఆర్ ట్రస్ట్ ఛైర్మన్ కొత్త మనోహర్‌రెడ్డి తెలిపారు. మీర్‌పేట్ కార్పొరేషన్‌లో నిరుపేద కుటుంబాలకు చెందిన ఆరుగురు మహిళలు లక్ష్మి, యాదమ్మ, సత్యమ్మ, పూజ, భాగ్యమ్మ, హేమలతలకు 60 గజాల చొప్పున ఇంటి స్థలాలకు సంబంధించిన డాక్యుమెంట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇళ్లు లేని వారందరికీ ఇంటి స్థలాలను ఇస్తామని స్పష్టం చేశారు. అయితే ఇంటి స్థలాల డాక్యుమెంట్లు అందుకున్న మహిళలు మనోహర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధి పేరుతో దోపిడి : సామ రంగారెడ్డి

మూసి ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సామ రంగారెడ్డి ఇతర నాయకులు

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధి పేరుతో నిలువు దోపిడీ చేస్తున్నారని రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆరోపించారు. మూసి రివర్‌డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవితో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి దొచుకుంటున్నారని ఆరోపిస్తూ సోమవారం కొత్తపేట డివిజన్ నాగోల్ మూసి పరివాహక ప్రాంతాన్ని కార్పొరేటర్లు నాయికోటి పవన్ కుమార్, నరసింహగుప్తా, ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, చింతల సురేందర్‌యాదవ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సామ మాట్లాడుతూ కాంగ్రెస్‌లో గెలిచి బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిన సుధీర్‌రెడ్డికి బహుమతిగా ముఖ్యమంత్రి కేసీఆర్ మూసి రివర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా పదవీ ఇస్తే దాన్ని అడ్డుగా పెట్టుకొని అభివృద్ధి పేరుతో దొచుకుంటూ అభివృద్ధి పక్కన పెట్టి తప్పుడు మాటలతో మభ్యపెడుతున్నారని విమర్శించారు. మూసినదిలో బోట్లు తిప్పుతామని చెప్పిన ఎమ్మెల్యేకు కుక్కల స్వైరవిహారం కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేపై సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. 2004లో ఏమి లేని సుధీర్ రెడ్డికి 2023 వరకు వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు హరిబాబు, మంచి రాజేష్, రాకేష్‌యాదవ్, గట్టు మహేష్, వెంకట్‌రెడ్డి, శరణ్ పాల్గొన్నారు.

పాడిరైతుల సంక్షేమమే లక్ష్యంగా పాల సేకరణ ధరలను పెంచుతున్నాం

హయత్‌నగర్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త: పాడిగేదెల నిర్వహణ వ్యయం, రైతుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నార్ముల్ డెయిరీ ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి రైతులనుంచి సేకరించే పాల ధరలను పెంచుతున్నట్లు సంస్థ ఛైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం హయత్‌నగర్‌లోని సంస్థ కార్యాలయంలో నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. నల్లగొండ-రంగారెడ్డి యూనియన్ పరిధిలోని పాడిరైతులనుంచి సేకరిస్తున్న గేదెపాలు లీటరుకు 6 శాతం వెన్నకు ప్రస్తుతం 45రూపాయలు చెల్లిస్తుండగా దానిని 51రూపాయలకు పెంచినట్లు తెలిపారు. ఆవుపాలు 3 శాతం వెన్నకు ప్రస్తుతం 35.70 రూపాయలు చెల్లిస్తుండగా దానికి 40.25 రూపాయలకు పెంచామన్నారు. అధిక మొత్తంలో పాలు పోసే రైతులకు ప్రోత్సాహకాలను అందిస్తున్నట్లు వివరించారు. రోజువారిగా 25-49 లీటర్ల పాలుపోసే రైతులకు అదనంగా 2 రూపాయలు, 50 లీటర్లకు పైగా పోసేవారికి 3 రూపాయల ప్రోత్సాహకాన్ని అందిస్తున్నామన్నారు. పాడిరైతుల సంక్షేమం కోసం పాలకవర్గం తీసుకున్న నిర్ణయాలను స్వాగతిస్తూ నార్ముల్ డెయిరీకే నాణ్యమైన పాలను పోసి సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని రైతులను కోరారు. ప్రైవేటు డెయిరీల మోసపూరిత మాటలను నమ్మరాదని సూచించారు. కార్యక్రమంలో ఇంఛార్జీ మేనేజింగ్ డైరెక్టర్ బి.కృష్ణ, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కంటివెలుగు సెంటర్‌ను ప్రారంభించిన డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

కంటివెలుగు సెంటర్‌ను ప్రారంభిస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి

తార్నాక, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు నూతన సెంటర్‌ను సోమవారం లాలాపేట్ వినోభానగర్‌లో నగర డిప్యూటీ మేయర్ శ్రీలతీ శోభన్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్రఅధ్యక్షులు మోతె శోభన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర వ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమం ద్వార ఎంతో మందిలబ్దిపొందుతున్నారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ నిరుపేదలు, కార్మికుల సంక్షేమంకోసం పలు రకాల కార్యక్రమాలను చేపడుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్ర నాగు, ఎర్రశ్యామ్‌కుమార్‌తో పాటు పులువురు పాల్గొన్నారు.

బిజెపి అధికార సాధనలో మహిళలు కీలకపాత్ర పోషించాలి: తమరై సెల్వి



మహిళలు, నాయకులతో సమావేశమైన తమరై సెల్వి

సరూర్‌నగర్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: తెలంగాణలో త్వరలో జరిగే ఎన్నికల్లో బిజెపి అధికారం సాధించడంలో మహిళలు కూడా కీలక పాత్ర పోషించాలని బిజెపి మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు తమరై సెల్వి (పాండిచ్చేరి) పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా బిజెపి మహిళామోర్చా అధ్యక్షురాలుదుంగా సుజాతగౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ప్రవాస్ యోజన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా 27వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ పసునూరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై స్థానిక మహిళా నాయకురాళ్లు, పార్టీ కార్పొరేటర్లు, నాయకులతో పార్టీ పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణలో బిజెపి అధికారం సాధించే దిశగా అందరూ కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా మహిళలు సైతం ముందుకు వచ్చి తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ బిజెపి ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్‌రెడ్డి, కార్పొరేటర్లు పెండ్యాల నర్సింహ, పసునూరి బిక్షపతిచారి, భీంరాజ్, కీసర హరినాథ్‌రెడ్డి, జమునా కృష్ణారెడ్డి, పార్టీ నాయకులు కోడూరు సోమేశ్వర్, సూల ప్రభాకర్, బచ్చనమోని నర్సింహ యాదవ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు అరోగ్య పరీక్షలు

నేరెడ్‌మెట్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త: తెలంగాణ భవన నిర్మాణ కార్మికులకు సంపూర్ణ అరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు 137డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు సురేష్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు అదేశాల మేరకు వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని సంతోషిమా అలయం హెల్త్ క్యాంపును ప్రారంభించారు. భవన నిర్మాణ సంక్షేమసంఘం బోర్డులో పేరును నమోదు చేసుకొని లేబర్ కార్డును కలిగివున్న కార్మికుడు తమ కార్డును తీసుకువచ్చి ఉచితంగా అరోగ్యపరీక్షలు చేయించుకోవచ్చన్నారు. సుమారు 50రకాల పరీక్షలను ఉచితంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో హెల్త్, లేబర్ విభాగ అధికారులు, నాయకులు బాలక్రిష్ణ, మల్లేష్ చారి, కరీంభాయ్, నరసింహ, శ్రీనివాస్, నవీన , భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

దళిత బంధు అమలులో రాజకీయం తగదు : మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్



ధర్నా నిర్వహిస్తున్న ఎన్వీఎస్ఎస్, కార్పొరేటర్లు శ్రీవాణి, చేతన తదితరులు

ఉప్పల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : దళితబంధు పథకం అమలులో రాజకీయం తగదని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఉప్పల్ నియోజకవర్గంలో అర్హులందరికి దళితబంధు అమలు చేయాలని కోరుతూ బిజెపి ఆధ్వర్యంలో 24 గంటల ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్‌తోపాటు, కార్పొరేటర్లు బండారు శ్రీవాణి, కక్కిరేణి చేతన, దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏసూరి యాదగిరి, అసెంబ్లీ కార్యదర్శి సింగారం కార్తీక్, ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ తాళ్లపల్లి లింగం,జిల్లాకార్యదర్శి శామీర్‌పేట చంద్రయ్య, సీనియర్ నాయకులు మహంకాళి లక్ష్మణ్, శామీర్‌పేట ధర్మారెడ్డి,రావుల బాలకృష్ణగౌడ్, ఎం.సతీష్‌కుమార్, వేముల వెంకట్‌రెడ్డి, బుర్ర రాజేశ్వర్, రేవు నరసింహా తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎన్వీఎస్ఎస్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ రాజ్యాంగబద్ధంగా పరిపాలిస్తానని ప్రమాణంచేసి అందుకు విరుద్ధంగా చేస్తున్నారన్నారు. లబ్ధిదారులను ఎంపిక చేయడంతో పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని, పూర్తిగా రాజకీయ కోణంలో ఎంపిక చేస్తూ కేవలం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే ఇస్తున్నారన్నారు. లంచాలు ఇచ్చిన వారికే దళితబంధు వచ్చేలా పేర్లు సిఫారస్సు చేయడం తగదని ఆయన పేర్కొన్నారు. బిజెపి ఆధ్వర్యంలో దళితుల హక్కుల సాధనకు పోరాటం తీవ్రతరం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు మార్నెని పణీందర్, జాజుల నగేష్‌గౌడ్, దువ్వాల రమేష్, మీసాల జ్యోతి, జంగయ్య, దాసరి యాదగిరి, దత్తసాయి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంగమ్మ తదితరులు

తుర్కయంజాల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త : తుర్కయంజాల్ మున్సిపాలిటీ మన్నెగూడ చౌరస్తాలో కురుమ సంఘం నాయకులు పట్నం రమేష్ కురుమ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య 96వ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టి.పి.సి.సి కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్ హాజరై కొమురయ్య చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె శివకుమార్ మాట్లాడుతూ తెలంగాణ భూమి కోసం, బుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం వీరోచితం గా పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొము రయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ, కొండూరు వెంకటేష్, భద్రయ్య,గుడ్ల అర్జున్, కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మన్నెగూడ చౌరస్తాలో దొడ్డి కొమురయ్య